ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

● పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మే 26: ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ విజ యేందిరబోయి అధికారులకు సూచిం చారు. కలెక్టరే ట్‌లో సోమవారం నిర్వ హించిన ప్రజావా ణికి 116 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తోపాటు అదనపు కలెక్టర్లు శివేంద్రప్ర తాప్, మోహన్‌రా వుకు విన్నవిస్తూ అర్జీలు అంద జేశారు. తాము ఏను గొండ శివా రులో కొనుగోలు చేసిన ప్లాట్లు రివైజ్డ్ లే ఔట్, 2వ లే ఔట్ కారణంగా తమ ప్లాట్లు గల్లంత య్యాయని తమకు న్యాయం చేయాలని మహబూ బ్‌నగర్ అర్బన్ మండలం తిమ్మసానిప ల్లికి చెందిన మంజుల కలెక్టర్‌ను వేడుకున్నారు. ప్రభుత్వ భూమిలో నకిలీ ఇంటి నెంబరుతో కల్లు దుకాణం నిర్వ హిస్తు న్నారని, ఇది ఎక్సైజ్, రెవెన్యూ, నగర పాలక సంస్థ అధికా రుల సమన్వయ లోపమని దీనిపై సమగ్ర విచారణ జరిపి, నిజాని జాలు పరి శీలించి అక్రమ లైసెన్స్ రద్దు చేయాలంటూ హన్వాడ మండలం చిన్నదర్పల్లికి చెందిన జగన్‌మోహన్‌గౌడ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి

వర్షాకాలం జరభద్రం

వర్షాలు కురుస్తున్నందున అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచిం చారు. సోమవారం కలెక్టరే ట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వ హించారు. వర్షాకాలంలో వ్యాధులు రాకుం డాఅన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసు కోవాలని ఆదేశిం చారు. సమావేశంలో జెడ్పీ సీఈవో వెంక టిరెడ్డి, డీఆర్డీవో నర్సింహులు, డీసీవో శంకరాచారి, ఆర్డీవో నవీన్, నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మండల స్థాయి అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై స్పందించాలి

నారాయణపేట టౌన్, మే 26: ప్రజావాణి కార్యక్రమా నికి ప్రాధాన్యత ఇస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించా లని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరే ట్‌లో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 36 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు విన్నవిం చారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శైలేశ్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప పాల్గొన్నారు.

పేట: సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

ఆర్నాల్డ్ కుటుంబానికి లక్ష్మారెడ్డి పరామర్శ

ఆర్నాల్డ్ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, మే 26: జడ్చర్ల ఎంబీ మెడికల్ దవాఖాన ప్రముఖ వైద్యుడు ఆర్నాల్డ్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం ఆర్నాల్డ్ ఇంటికెళ్లి పార్థివదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబస భ్యులను కలసి పరా మర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆర్నాల్డ్‌తో తనకున్న అను బంధాన్ని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, పట్టణాధ్యక్షుడు మురళి, కౌన్సిలర్ శశికిరణ్, నాయకులు కాలేబ్, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, రామ్మోహన్ తదిత రులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానమే లక్ష్యం

● డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ మేరాజుల్లాఖాన్

వివరాలు సేకరిస్తున్న డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ మేరాజుల్లాఖాన్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 26: బోధన అంటే తరగతిలో చెప్పే పాఠాలే కాదు.. ఆధునిక సాంకేతికతను వినియో గించుకుంటూ.. అవకాశాలను సద్విని యోగపరుస్తూ.. పాఠశాల, విద్యార్థుల అభివృద్ధి సంక్షేమానికి కృషిచేస్తూ రాష్ట్రస్థా యిలో ప్రథమ స్థానమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్ కాలేజ్) ప్రిన్సి పాల్ మేరాజుల్లా ఖాన్ సూచించారు. సోమవారం కళాశాలలో ఎస్సీ ఈఆర్టీ ఆదే శాల మేరకు 'బెస్ట్ ప్రాక్టీసెస్' కింద నామి నేషన్లు సమర్పించిన 24మంది ఉపాధ్యా యుల వినూత్న బోధనా పద్ధతులు, చేప ట్టిన కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ మాట్లాడారు. ఉపా ధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులను మరింత పాల్గొనేలా అభ్యాస ప్రక్రియను మెరుగుపరిచేలా బోధనా వ్యూహాలను ఉప యోగి స్తూ, డిజిటల్ టెక్నాలజీ, భాగస్వామ్యం, అభ్యాసం, ప్రాజెక్టు అధారిత అభ్యాసం మొద లైన వాటిపై వివరాలు సేకరించారు. విద్యార్థుల ఆసక్తి, ప్రతిభను గుర్తించేలా సృజనాత్మక ప్రాజెక్టుల రూపకల్పన, వినూత్న బోధనా పద్ధతులతో విద్యా ర్థులు అభ్యాస ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా చేయడం, లోతుగా, అర్థవం తంగా నేర్చుకు నేలా కృషిచేసిన అంశాలపై విశ్లే షించారు. నిశిత పరిశీలన స్క్రూటీ్ని అనంతరం జిల్లా నుంచి కేవలం ముగ్గురు ఉపా ధ్యా యుల నామినేషన్లు మాత్రమే రాష్ట్రస్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్‌కుమార్, ఏఎంవో శ్రీనివాస్, డైట్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్స్ సర్వేయర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● కలెక్టర్ విజయేందిరబోయి

పాల మూరు, మే 26: లైసెన్స్ సర్వేయర్లు శిక్షణ కార్య క్రమాన్ని సద్విని యోగం చేసు కోవాలని కలెక్టర్ విజయేం దిర బోయి పేర్కొన్నారు. జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వ హించిన భూభారతి చట్టం అమలుకు ఎంపిక చేసిన లైసెన్స్ సర్వేయర్‌ల మొదటి విడుత శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతి థిగా హాజరై మాట్లా డారు. భూ భారతి చట్టం అమలుకు గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ బలోపేతా నికి రాష్ట్రంలో 6వేల మంది లైసెన్స్ సర్వేయర్లను నియ మించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నోటిఫికేషన్ జారీ చేసి లైసెన్స్ సర్వేయర్‌లను ఎంపిక చేసినట్లు తెలి పారు. ఇందులో భాగంగా జిల్లాలో మొదటి బ్యాచ్ కింద 132మంది లైసెన్స్ సర్వేయర్లకు సోమవారం నుంచి 50రోజుల శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం నిర్వ హించే పరీక్షలో ఉత్తీర్ణులైన వారినే లైసెన్స్ సర్వేయర్లుగా నియమిం చనున్నట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్లుగా నియామక మైన వారు విధులు నిబద్ధతతో నిర్వ హించాల న్నారు. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ.. లైసెన్స్ సర్వేయర్లు భూభారతి చట్టం నిబంధనలు పాటించాలని సూచించారు. రిటైర్డ్ ఇన్స్పెక్టర్ పర్వతాలు రిటైర్డ్ పర్వ తాలు,రిటైర్డ్ సర్వేయర్లు కొండన్న, బషీర్, నాగభూషణం,శిక్షణ నివ్వనున్నట్లు తెలిపారు. సందర్భంగా మెటీరియల్స్ కిట్‌లను అభ్యర్థులకు అంద జే శారు. కార్యక్రమంలో లాండ్ సర్వే రికార్డు ఏడీ కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

భూ భారతిలో సర్వేయర్ల పాత్ర కీలకం

నారాయ ణపేట టౌన్, మే 26: భూ భారతిలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం సింగారం చౌరస్తా సమీపంలోని నైపుణ్య శిక్షణ కేంద్రంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. మొదటి బ్యాచ్‌లో 109 మందికి 50 రోజులపాటు అను భవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం శిక్షణ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి గిరి ధర్, డీఐలు ధాను, తయాబ్ సుల్తానా, సర్వేయర్లు రంగయ్య, జయశంకర్, కృష్ణయ్య, రవి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికలు

మహబూ బ్‌నగర్ అర్బన్, మే 25: హైదరాబా ద్‌లోని జింఖానా మైదానంలో జూన్ 1న నిర్వ హించే రాష్ట్రస్థాయి అథ్లె టిక్స్‌లో పాల్గొనే జిల్లా క్రీడాకారుల ఎంపికలను సోమవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించారు. అండర్-8, 10, 12 బాల, బాలి కల విభాగంల్లో రన్నింగ్, టెన్నిస్‌బాల్ త్రో, స్టాండింగ్ బ్రాడ్ జంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, కిడ్స్ జావెలిన్ త్రోలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొం టారని అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శర త్‌చంద్ర, కోచ్ ఆనంద్, సునీల్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఫ్రిజ్ దగ్ధం

మక్తల్, మే 26: ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఫ్రిజ్ దగ్ధమై పెను ప్రమాదం తప్పిన ఘటన సోమవారం మున్సిపాలి టీలో చోటుచేసుకున్నది. మక్తల్ ఫైర్ స్టేషన్ ఎస్సై నరే శ్‌గౌడ్ కథన ప్రకారం.. మక్తల్ పట్టణంలోని సంఘం బండ రోడ్డు సమీపంలో రైతు ఆనంద్ బాబు ఉంటున్న నివాసంలో ఇంట్లో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో ఉన్న రిఫ్రిజిరేటర్ కాలిపోయి పొగలు బయటికి వ్యాపిస్తుండడంతో, పొగలను గమనించిన పక్కనే ఉన్న వ్యాపారులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందిచారు. దీంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఇంట్లో కాలిపోతున్న వస్తు వులను ఆర్పివేశారు.

కందూరులో 20గొర్రెల చోరీ

మూసాపేట, మే 26: అడ్డాకుల మండలంలోని కందూరులో ఆదివారం రాత్రి బాలయ్య ఇంటి ముందున్న గొర్రెల మంద నుంచి 20గొర్రెలు చోరీ అయినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. బాలయ్య ఇంటి వద్దనే 60గొర్రెల మంద ఉండగా.. అందులో నుంచి 20గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పోస్టాఫీసులో లాకర్ చోరీ

బాలానగర్, మే 26: బాలానగర్ పోస్టాఫీసులోని రెండు లాకర్లు చోరీకి గురైనట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. ఈనెల 24 శని వారం సబ్ పోస్టుమాస్టర్ తులసన్న లాకర్‌లో రూ.30,740 దాచి లాకర్‌కు తాళం వేసి సీలు వేశారు. మరో లాకర్‌లో కార్యా లయంలో పనిచేసే శృతి కొంత డబ్బును పెట్టి లాకర్‌కు తాళం వేసి సాయంత్రం విధులు ముగిం చుకుని వెళ్లారు. ఆదివారం సెల వురోజు కావడంతో అటువైపు ఎవరూ చూడలేదు. సోమవారం ఉదయం 8గంటల ప్రాంతంలో కార్యాలయం స్వీపర్ నర్సిం హులు కార్యాలయం తాళం తీసి చూడగా కాగితాలు చిందరవం దరగా పడి ఉన్నాయి. లాకర్లు రెండు కని పించలేదు. దీంతో పోస్టు మాస్టరుకు ఫోన్‌చేసి విషయం చెప్పాడు. అనంతరం పోస్టాఫీ సుకు వచ్చిన పోస్టుమాస్టర్ తులసన్న కార్యాలయాన్ని పరిశీలించి చోరీ జరిగినట్లు గుర్తించారు. తులసన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

జడ్చర్ల టౌన్, మే 26: జడ్చర్ల మండలం మాచారం శివారు లోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చె దిన గుర్తు తెలియని వ్యక్తి(35) ఆచూకీని గుర్తించాలని జడ్చర్ల ఎస్సై జయప్రసాద్ తెలిపారు. రెండురోజుల క్రితం మాచారం శివారులోని జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ మేరకు ఘటనా స్థలంలో విచారణ అనంతరం మృత దేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభిం చకపోవడంతో మృత దేహాన్ని మార్చురీలోనే ఉంచారు. మృతుడి ఒంటిపై బ్లూ కలర్ ఫ్యాంటు, షర్టు ధరించి ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి వివరాలను తెలిస్తే జడ్చర్ల పోలీసు స్టేష న్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

ఫిర్యాదుదారులపై మర్యాదగా వ్యవహరించాలి

● పాలమూరు ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, మే 26: న్యాయం కోసం వచ్చే బాధి తులపట్ల పోలీసు స్టేషన్‌లలో మర్యాదగా నడుచుకోవాలని ఎస్పీ జానకి పేర్కొన్నారు. సోమవారం ఫిర్యాదుల దినో త్సవంలో భాగంగా ఎస్పీ కార్యాలయంలోని తన చాంబ ర్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజాసమస్యల పరి ష్కారం ఇవ్వడమే మా ప్రధాన లక్ష్యమ న్నారు. పోలీసు సేవలు ప్రజ లకు మరింత అందుబాటులో ఉండాలన్నాదే మా కృషి అన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజ లతో ఎస్పీ సమస్యలు తెలుసు కొని వెంటనే ఆయా పోలీసు స్టే షన్ల అధికారులకు ఫోన్‌చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమస్యపై నేరుగా పోలీసుస్టేషన్‌కు ఫోన్ చేస్తున్న ఎస్పీ జానకి

సత్వర న్యాయం జరిగేలా చూడాలి

నారాయణపేట, మే 26: గ్రీవెన్స్ డేలో ప్రజలు అందిం చిన ఫిర్యాదులలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 8 ఫిర్యా దులు వచ్చాయి. ఇందులో 2 ఆస్థి తగాదాలు, 3 భూ తగా దాలు, 1 డబ్బులకు సంబంధించి, 2 ఫ్యామిలీ తగాదా లకు వచ్చాయన్నారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లా డిన ఎస్పీ సమస్యలు తెలుసుకున్నారు. చట్ట ప్రకారం పరి శీలించి పరిష్కరించాలని ఫోన్‌లో సంబం ధిత అధికారు లను ఆదేశించారు. భూ తగాదాలను రెవెన్యూ అధికారు లతో కలిసి సమన్వయంతో పనిచేసి పరిష్కరించాలని పోలీసులకు సూచించారు.

పేట: సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్

నారాయణపేట, మే 26: జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ అన్నారు. సోమవారం జిల్లా కోర్టులో పోలీసు అధికారులతో నిర్వహించిన సమావే శంలో మాట్లాడుతూ జిల్లాలోని 14 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాల త్‌లో పరిష్క రిం చుకు నేలా పోలీసు అధికారులు చర్య లు తీసు కోవాలన్నారు. జిల్లాలో డ్రంకెన్ డ్రైవ్ కేసులను కొనసాగించాలన్నారు. పెండిం గ్‌లో ఉన్న క్రిమినల్, కాంపౌండ బుల్, సివిల్, సైబర్ క్రైమ్స్, ఎన్ఐ యాక్ట్ కేసుల గురించి చర్చించారు. న్యాయ వి జ్ఞాన సదస్సు కార్యక్రమాలలో లోక్ అదా లత్, ఉచిత న్యాయం, టోల్ ఫ్రీ నెంబర్ 15100 తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్, నాగేశ్వరీ, పీపీ సురే శ్‌కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి

నారాయణపేట, మే 26: రానున్న లోక్ అదాల త్‌లో పెండింగ్‌లో ఉన్న కేసు లను న్యాయాధికారుతో సమన్వయం చేసు కొని పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ సూచించారు. సోమవారం పట్ట ణంలోని ఎస్పీ కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులతో నిర్వహించిన సమావే శంలో మాట్లాడుతూ.. జిల్లాలో సైబర్ నేరాలకు సంబం ధించి వివిధ బ్యాంకుల్లో నగదు ఫ్రీజ్ అయ్యాయని, అలాంటి కేసుల్లో బ్యాంకు అధికారులతో మాట్లాడి నగదు క్లైయిమ్ అయ్యేలా లోక్ అదాలత్‌లో పరిష్కరించాలన్నారు. ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేయాల న్నారు. చార్జీషీటు మొదలు కొని తీర్పు వెలువడే వరకు బాధితులు, ఫిర్యాదుకు అండగా ఉండాలన్నారు. పోక్సో, అత్యా చార కేసుల్లో దోషులు తప్పించుకోవ డా నికి వీల్లేదన్నారు. చట్టం ముందు దోష లకు శిక్ష పడినప్పుడే నేరం చేసేందుకు వెనుకడుగు వేస్తారని, ప్రజల్లో పోలీసు లపై నమ్మకం కలు గుతుందన్నారు. సమా వే శంలో సీఐలు రాంలాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్సైలు పాల్గొన్నారు.

అధిక రసాయన ఎరువులతో పంటలకు నష్టం

● జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్
● మల్లెబోయిన్‌పల్లిలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు

జడ్చర్ల టౌన్, మే 26: రసాయన ఎరు వులను వాడితే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లు తుందని జిల్లా వ్యవసా యా ధికారి వెంకటేశ్ అన్నారు. జడ్చర్ల మండలంలోని మల్లె బోయిన్‌పల్లి రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఏవో రైతుల నుద్దేశించి మాట్లా డారు. ప్రభుత్వం నిషేధించిన పత్తి విత్త నాలను వాడొద్దని సూచించారు. కల్తీ విత్తనాలతో పంట నష్టంతో పాటు భూమి కాలుష్యం, చర్మ సంబంధిత వ్యాధులు సంక్ర మిస్తాయని చెప్పారు. విత్తన దుకా ణాల్లో విత్తనాలు కొన్న రసీదులను భద్రపర్చుకోవాలన్నారు. అంతకు ముఖదు పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. తక్కువ యూరియా వాడి ఖర్చులు ఏ విధంగా తగ్గిం చుకోవాలో సూచించారు. పంటలకు అవ సరంమేరకే రసాయనిక ఎరు వులను వాడాలని సూచిం చారు. సాగునీటిని ఆదా చేసి ఆరుతడి పంటలను వేసు కో వడంపై అవగాహన కల్పించారు. ఒకే భూమిలో ప్రతి సారి ఒకేపంట కాకుండా వేర్వేరుగా పంటలను మార్చివే యాలని సూచించారు. చెట్లను పెంచి పర్యావర ణాన్ని కాపాడడం వంటి విషయాలను రైతులకు తెలియ జేశారు. వానకాలంలో వేసే పంటల యాజమాన్యం, చీడపీడలు, తెగుళ్లపై అవగా హన కల్పించారు. కార్య క్రమంలో పీఏసీ సీఎస్ చైర్మన్ మల్లేశ్, రైతుబంధు కోఆర్డినేటర్ మొగు లయ్య, సర్పంచి రమేశ్‌నాయక్, మాజీ ఎంపీపీ వెంక టయ్య, వ్యవ యసా ధికారులు, వెటర్నిటి, ఉద్యానవన శాఖా ధికారులు, శాస్త్రవేత్తలు, బ్యాంక్ మేనేజర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'దిశ' కమిటీ సమావేశం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 26: జిల్లా అభివృద్ధి పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని ఈనెల 27న మంగళవారం మహబూ బ్‌నగర్ కలెక్టరే ట్‌లో ఉదయం 10గంటలకు నిర్వ హిస్తున్నట్లు కలె క్టర్ విజయేందిర బోయి సోమవారం ప్రకటనలో తెలిపారు. సమా వేశానికి మహబూ బ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అధ్యక్షతన వహిం చ నున్నారని, ఎమ్మెల్యేలు, మండల, మున్సిపల్ ప్రత్యేకా ధికారులు, జిల్లా అధికారులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.

భాషలను దూరం చేసే కుట్ర

● పాలమూరు ప్రజాకవి ఉదయమిత్ర

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మే 26: డిగ్రీ విద్యలో భాషా బోధ నపై అనుచిత నిర్ణయాలు ఏ మాత్రం సహేతుకం కాదని పాల మూరు ప్రజాకవి ఉదయ మిత్ర అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. మను షుల మూలాలను పెకిలించే ప్రయత్నం వ్యవస్థలో మొద లైంద న్నారు. సొంత భూముల నుంచి మను షులను దూరం చేసినట్టే భాషలను దూరం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 150 క్రెడిట్స్ ఉన్న సిస్టమ్‌ను 124కు కుదించనున్నారని, ప్రధా నంగా లాంగ్వేజీ సబ్జెక్టుల్లో క్రెడిట్స్‌ను తగ్గిస్తున్నారన్నారు. పాల మూరు యూనివర్సిటీ తెలుగు విభాగం అధ్య క్షురాలు సంధ్యారాణి మాట్లాడుతూ.. భాషా బోధన పూర్తిస్థాయిలో లేకుంటే విద్యార్థిలో భావో ద్వేగ వికాసం కుంటుపడి సమాజం పతనావస్థకు చేరుకునే అవకాశ ముందన్నారు. కార్యక్రమ నిర్వా హకులు బైరెడ్డి సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. సాధారణ డిగ్రీస్థాయిలో భాషా అధ్యయనం విద్యా ర్థుల హక్కు అన్నారు. విద్యార్థుల హక్కును హరించే దిశగా సాగు తున్న ప్రయ త్నాలను భాషోపా ధ్యా యులు తీవ్రంగా ఖండించాల న్నారు. భాషా సహాయ ఆచార్యులు సుభాషిణి, నర్సింహులు, పుష్పలత భాషకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించారు. కార్య క్రమంలో భాషోపాధ్యా యులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ యూనిట్‌కు స్థల పరిశీలన

మరికల్, మే 26: మండల కేంద్రంలో ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు సోమవారం డీఆర్డీవో మొగులప్ప స్థలాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ నుంచి వివిధ రకాల వస్తువుల తయారీకి యూనిట్ ఏర్పాటు చేయ డానికి కోయిల్‌సాగర్ అప్రోచ్ కెనాల్ వద్ద స్థలాన్ని పరిశీలించి నివేదికను కలెక్టర్‌కు పంపించనున్నట్లు తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి మరికల్ పాత జీపీ, పాత ఆర్ఐ, పాత సింగిల్ విండో గోదాం వద్ద పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్, మటన్ మార్కెట్‌ల ఏర్పాటుకు కూడా స్థలాన్ని పరి శీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, ఎంపీవో పావని, కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా నాయకులు సూర్యమోహన్ పాల్గొన్నారు.

పత్తి విత్తన దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

జడ్చర్ల టౌన్, మే 26: నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పత్తి విత్తన దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక బృందాలు విస్తృతంగా తనిఖీలు చేప ట్టారు. జడ్చర్ల ఎస్సైలు జయప్రసాద్, ఖాదర్, మండల వ్యవ సా యధికారి గోపినాథ్ వేర్వేరుగా వ్యవసాయ విస్తర ణా ధికారులతో కలసి విత్తన దుకాణాలను పరిశీలిం చారు. దుకాణాల్లో విత్తన ప్యాకెట్లను క్షుణ్ణంగా పరి శీ లించారు. స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్ బిల్లులను తనిఖీ చేశారు. అదేవిధంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు, మహబూ బ్‌నగర్, మిడ్జిల్ ఏవోలు శృతి, సిద్దార్థ సంయుక్తంగా విత్తన దుకా ణాలను సందర్శించి రైతులకు విత్తనాలను ఏ విధంగా అమ్ముతున్నారన్న విషయాలపై ఆరా తీశారు. అలాగే రాజా పూర్ మండల కేంద్రంలో ఎస్సై శివానం దగౌడ్, టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు అనిల్‌కు మార్ ఆధ్వర్యంలో విత్తన దుకాణాల్లో తని ఖీలు చేప ట్టారు. విత్తనాల ప్యాకింగ్, స్టాక్ రిజిస్టర్‌లను పరి శీ లించారు. నకిలీ విత్తనాలను అమ్మొద్దన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

నవాబ్‌పేట, మే 26: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాలానగర్ ఏవో సుజాత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వివిధ విత్తనాల దుకాణాలను హన్వాడ ఎస్సై వెంకటేశ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపు ల్లోని విత్తనాల నిల్వ, రికార్డుల నిర్వహణ, కంపెనీల వివరాలు తదితర వాటిపై ఆరా తీశారు. తని ఖీలో వ్యాపారులు శ్రీధర్, కృష్ణయ్య, సంతోష్, రఘు, చంద్రకాం త్‌రెడ్డి, ప్రేమ్‌సు ధాకర్, నరేశ్ ఉన్నారు.

అక్రమంగా విత్తనాలు అమ్మితే చర్యలు

బాలానగర్, మే 26: అనుమతి లేకుండా విత్త నాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజా పూర్ ఎస్సై శివానందం హెచ్చరించారు. ఎస్పీ జానకి ఆదేశాల మేరకు సోమవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ, కల్లేపల్లి, రాజా పూర్, తిర్మలాపూర్‌లోని విత్తన విక్రయ కేంద్రాల్లో తనిఖీలు చేశారు. మూసాపేట ఏవో అనిల్‌కుమార్‌తో కలిసి ఆయా విత్తన కేంద్రాల్లో రికార్డులు, విత్తనల విక్ర యాల రసీదులను పరి శీలించారు. అలాగే నకిలీ విత్త నాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

● డీఈవో ప్రవీణ్ ● ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు


డీఈవోకు వినతి పత్రం అందజేస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు

మహబూ బ్‌నగర్, మే 26: ప్రభుత్వ నిబంధనల మేరకు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాల్లో ఫీజు రాయి తీలు కచ్చి తంగా ఇవ్వాల్సిం దేనని జిల్లా విద్యాశా ఖ ధికారి ప్రవీణ్ ప్రైవేట్ విద్యాసంస్థలను ఆదేశించారు. సోమవారం స్థానిక డైట్ కళాశాల ప్రెస్‌క్ల బ్‌లో ఆధ్వర్యంలో డీఈ వోకు వినతిపత్రం అంద జేశారు. సమాజం కోసం పనిచేసే జర్నలిస్టుల పిల్ల లకు ప్రైవేట్ విద్యా సంస్థలో విద్యా బోధ నకు ఫీజు రాయితీ ఇచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు కూడా ఉన్నాయన్నారు. కచ్చితంగా అమలు జరి గేలా చర్యలు తీసు కోనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థలో ఈ ఫీజు రాయితీ అమలు జరిగేలా ఆదేశాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏ విద్యాసంస్థ అయిన రాయితీ ఇవ్వనీ పక్షంలో తమ దృష్టికి తేవాలని సూచించారు. అంతకు ముందు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరేంద్రచారీ మాట్లాడుతూ.. జర్నలిస్టు వృత్తిలో చాలీ చాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నా రని, అలాంటి జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలో ఒక విద్యార్థికి పూర్తి ఉచితంగా, మరో విద్యార్థికి ఫీజులో 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. అక్రిడి టేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టు విద్యా ర్థులకు కచ్చితంగా ఫీజు రాయితీ అమలు జరి గేలా చర్యలు తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్య దర్శి నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు వెంక టేశ్, జాయింట్ సెక్రటరీ పుట్టపాగ సతీశ్, మణిప్రసాద్, ఈసీ మెంబర్లు మోహన్ దాస్, రమణ, రవి , రాంకొండ , సీని యర్ జర్నలిస్టులు బస్వరాజు, భాస్కర చారి, మధుసూదన్, నాగరాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

● ప్రజాకవి జయరాజ్

మక్తల్, మే 26: అంబేద్కర్ పోరాట జీవి తాన్ని ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ప్రజాకవి జయరాజ్ అన్నారు. సోమవారం మండలంలోని పసుపులలో గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబే ద్కర్ విగ్ర హావిష్కర ణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విగ్ర హాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని దేశంలోని ప్రతి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలు పునిచ్చారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో దేశాన్ని మార్చే శక్తి అంబేద్కర్ భావ జాలంలో మాత్రమే ఉన్నదని సంబంధ కులా లకు అక్షర జ్ఞానంతో పాటు సామాజిక చైతన్యాన్ని ఇవ్వడంలో అంబేద్కర్ అనుసరించిన విధానం మాత్రమే ఏకైక మార్గమని సూచించారు. ప్రతి యువత ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరికి అక్షరాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పసుపుల మాజీ సర్పంచ్ దత్తప్ప, నాయకులు ఎస్ నర్సింహులు, కే నర్సింహులు, పృథ్వీరాజ్, మద్దిలేటి, కృష్ణ, ఎమ్మార్పీ ఎస్ నాయ కులు నాగేశ్, జోగిని వ్యతిరేక పోరాట సమితి నాయకురాలు హాజమ్మ, పరం ధాములు, బీసీ సంఘం నాయకులు శ్రావణ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాకవి జయరాజ్

గురుకుల పాఠశాలకు కేటాయించిన స్థలంలోనే భవనం నిర్మించాలి

కలెక్టర్ వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్, మే 26: పాఠశాలలకు కేటాయించిన స్థలాలను మారుస్తూ వేరే చోటుకు తరలించడమే కాంగ్రెస్ చేస్తున్న ప్రజా పాలన అని నర్వ మండల భారత రాష్ట్ర మండల పార్టీ అధ్య క్షుడు మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆడపిల్లలు ఉన్నత వైద చదు వులు చదువుకోవా లని లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గురుకుల పాఠశాల లను ప్రతిష్టాత్మకంగా తీసుకురావడం జరిగిందన్నారు. గురుకుల పాఠశాలల ఏర్పాటులో భాగంగా మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలంలో గురు కుల పాఠశాలను అప్పటి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మండలానికి బాలికల గురు కుల పాఠశాలను తీసు కొచ్చినట్లు పేర్కొన్నారు. నర్వ మండల కేంద్రానికి సమీ పంలో ఉన్నటువంటి జాంద్ర గుట్ట వద్ద గురుకుల పాఠశాల భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే చిట్టెం ప్రభుత్వం నుంచి E2/1835/2023, తేదీ21-08-2023 ప్రొసీడిం గ్‌ను ఆర్థిక శాఖ అనుమ తుల ద్వారా తీసు కురావడం జరి గిందన్నారు. 2023 సంవత్సరంలో జరిగిన ఎన్ని కల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం, మక్తల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే గెలవడంతో గత ప్రభుత్వంలో పాఠశాల భవన నిర్మాణానికి కేటా యించిన సర్వే నెంబర్ 42/2 లో ఐదు ఎకరాల భూమిని కొందరు రాజకీయ నాయ కుల స్వార్థం కోసం, పాఠశాలకు బదు లుగా అట్టి స్థలంలో జూనియర్ కళాశాల నిర్మాణం చేయాలని చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ విష యంపై కలెక్టర్ సిక్తాపట్నాయ క్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందజేయడం జరి గిందని పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు అయ్యన్న తదితరులు ఉన్నారు.